నేటి దినపత్రిక
# సూర్య
గురువారం 07
డిసెంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు




# 80 శాతం రాయితీతో విత్తనాలు

## ...మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ )వరి నారుమళ్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో 80 శాతం రాయితీతో విత్తనాలు అందచేయనున్నామని వ్యవసాయ శాఖ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో సమీక్షా సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ , చాలా చోట్ల వరి నారు మళ్ల వర్షపు నీటితో ముంపుకు గురి కావడంతో ఆ రైతులను ఆదుకోవడానికి 80 శాతం రాయితీతో విత్తనాలను అందచేస్తున్నామని తెలిపారు. ఆర్ఆర్ మేరకు వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు మంత్రి చెప్పారు. తుఫాన్ సమయంలో లోతట్టు ప్రాంతాల వారిని, తీర ప్రాంతాలకు చెందిన 8,500 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి భోజనం, తాగునీరు తదితర సదుపాయాలు కల్పించామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా పునరావాస కేంద్రాలో వుండి తిరిగి వారి నివాసాలకు వెళ్ళే బాధిత కుటుంబాలకు రూ.2,500/- వంతున, వ్యక్తికి రూ.1,000/- ల వంతున నగదును పంపిణీ ప్రారంభించడం జరిగిందని మంత్రి తెలిపారు. ముంపు కు గురైన కుటుంబాలు ఇబ్బందులు పడకుండా 25 కేజీల బియ్యం, 1 కేజీ కందిపప్పు, 1 కేజీ పామాయిల్, 1 కేజీ ఎర్రగడ్డలు, 1 కేజీ బంగాళాదుంపలు అందచేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. తుఫాన్ కారణంగా ప్రాణ, పశు, ఆస్తి నష్టం జరగక పోవడానికి జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలేనని, ఆ గొప్ప తనం వారిదే నని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా ఎస్.పి., జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, జిల్లా అధికారులు సమర్ధవంతంగా పనిచేయడం పట్ల ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తుఫాన్ సమయంలో అధికారులు తీసుకున్న ముందస్తు చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. జిల్లా ఎస్.పి ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం ఎక్కడా ఎలాంటి సంఘటన జరగకుండా సమర్ధవంతంగా పనిచేసిందన్నారు. అధికారులు, సిబ్బంది రేయింబవళ్లు కష్టపడి పనిచేశారన్నారు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్థంబాలు, సబ్ స్టేషన్లు నీట మునగడం వంటి కారణాల వలన విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో కొంత జాప్యం జరిగినప్పటికినీ విద్యుత్ శాఖ అధికారులు వత్తిడిలో కూడా బాగా పనిచేశారని మంత్రి తెలిపారు. మెటీరీయల్, విద్యుత్ సిబ్బంది అందుబాటులో వున్నాయని, విద్యుత్ పునరుద్ధరణ పనులు త్వరితగతిన చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించామన్నారు. . విద్యుత్ అంతరాయం వలన త్రాగు నీటి సరఫరాకు అక్కడక్కడ కొంత ఇబ్బంది ఏర్పడిందని, అలాంటి ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలని ఆర్. డబ్ల్యు . ఎస్. ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. వ్యవసాయం, ఉద్యాన, ఆక్వా నష్టాలను పూర్తి స్థాయిలో అంచనాలను తయారు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. నష్టం అంచనాలు పూర్తి స్థాయిలో వచ్చిన తరువాత రైతులకు సహాయక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు. దెబ్బతిన్న ఆర్ అండ్ బి., పంచాయతీ రాజ్ రోడ్లు, ఇరిగేషన్ ట్యాంకుల పునరుద్ధరణ పనులకు తాత్కాలిక అంచనాలతో పాటు శాశ్వత ప్రాతిపదికన చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించామని మంత్రి తెలిపారు. ఇల్లు దెబ్బతిన్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. నెల్లూరు నగరంలో పడిపోయిన 550 చెట్లను 24 గంటల్లో తొలగించి జన జీవనానికి ఇబ్బంది లేకుండా చేసినందుకు మున్సిపల్ కమీషనర్ ను మంత్రి ప్రత్యేక అభినందిస్తున్నానని మంత్రి తెలిపారు. రాబోవు కాలంలో అధికార యంత్రాంగం ఇదే విధంగా సమిష్టిగా పనిచేస్తూ ప్రజలకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# హరిత వృద్ధుల ఆశ్రమం నందు న్యాయ విజ్ఞాన సదస్సు.



నెల్లూరు మేజర్ న్యూస్: హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి యామిని ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జ్ కె వాణి ఆధ్వర్యంలో ఈరోజు పొదలకూరు రోడ్డు నందు హరిత వృద్ధుల ఆశ్రమం నందు న్యాయ విజ్ఞాన సదస్సుజరిగింది .ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జ్ కే వాణి మాట్లాడుతూన్యాయసహాయం భారతదేశంలో వ్యక్తుల మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కాలం పట్టటమే గాక అధిక శ్రమ ఖర్చులతో కూడిన పని సాధారణ ప్రజలు ఈ ఖర్చును భరించలేరు పేదరికం సామాజికంగానూ ఆర్థికంగానూ వెనుకబాటుతనం నిరక్షరాస్యత మొదలైన కారణాలతో పౌరునికి న్యాయ పాలన అందుబాటులో లేదు అయితే 39 (అ రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికలతో ప్రజలకు ముఖ్యముగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్న వర్గాలకు నిరక్షరాస్యులకు అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయ సహాయం అందజేయాలి ఈ దిశలో ప్రభుత్వం 1987 సంవత్సరంలో న్యాయ సేవధికార సంస్థల చట్టాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా న్యాయ సేవ అధికార సంస్థలను ఏర్పాటు చేసి ప్రతిష్టమైన ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మహిళలకు అందజేయాలని సంకల్పించింది అలాగే సీనియర్ సిటిజన్ తల్లిదండ్రుల రక్షణ , పోషణ తల్లిదండ్రులను కుటుంబంలోని ఇతర వయోవృద్ధులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేయడం చే హేయకరమైన విషయం బిడ్డలను పెంచి ఉద్యోగులు చెప్పించి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధులను నిర్లక్ష్యం చేయరాదు చాలామంది తల్లిదండ్రులను వృద్ధులను సీనియర్ పౌరులను వారి బిడ్డలు బంధువులు నిర్లక్ష్యం చేయడం ఇంటి నుండి బయటకు గెంటి వేయడం జరుగుతుంది వృద్ధాప్యంలో ఎలాంటి వారి రక్షణ కోసం 2007 సంవత్సరంలో తల్లిదండ్రుల సీనియర్ సిటిజెన్ల పోషణ సంక్షేమ చట్టం అమలులోకి వచ్చిందని అలాగే మీకు ఏమైనా సమస్యలు ఉంటే మా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవచ్చునని తెలిపినారు ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు.

నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్: నెల్లూరు నగరంలోని హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.61 వ హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పీ విచ్చేసి పోలీసు వాయిద్యాల మధ్య గౌరవ వందనం స్వీకరించి, హోంగార్డ్స్ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ కె. తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, నేరనియంత్రణ, మిచౌంగ్ తుఫాన్ విపత్తు సమయంలో హోంగార్డుల సహకారం, ప్రజలకు చేసిన సేవలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న మీ దాతృత్వ సేవలు ప్రశంసనీయం అన్నారు.నీతి, నిజాయితీ, అంకితభావంతో పనిచేస్తూ హోంగార్డ్ వ్యవస్థకు, పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.మొదటి ప్రాధాన్యతలో మీ పిల్లలను బాగా చదివించాలని, రెండవది ఆరోగ్యంగా పదవీవిరమణ పొందడం, మూడవది స్థిర నివాసం ఏర్పరుచుకోవడం లక్ష్యంగా పెట్టుకోవాలని సూచన చేశారు.జిల్లాలో ప్రముఖ కార్పోరేట్ హాస్పిటల్స్ నందు హోంగార్డులకు, వారి కుటుంబ సభ్యులకు రాయితీ తగ్గింపు ధరలతో వైద్య చికిత్స అందించేందుకు ప్రణాళికలు చేశారు.రానున్న రోజులు మరింత కష్టపడాలి. ఎన్నికలు రానున్నాయి. సమిష్టిగా శ్రమించాలి. హోంగార్డుల సంక్షేమంలో భాగంగా వారికి శాఖాపరమైన సదుపాయాలు, ప్రభుత్వ పథకాలు అమలు పరుస్తున్నా0 అని అన్నారు.ఎటువంటి సమస్యనైన మా దృష్టికి తీసుకురండి మీకు తోడుగా ఉంటాం అని పేర్కొన్నారు.అనంతరం ఈ సంవత్సర కాలంలో పలు విభాగాలలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన 1. హెచ్.జి-356, వి .ప్రభాకర్, నవాబుపేట పియస్, 2. హెచ్-53, టి.సురేష్, కావలి, 3.హెచ్.జి-486, .హజరతయ్య, ఆత్మకూరు, 4. హెచ్. జి -223, .శ్యామ్సన్, అర్. టి . ఓ ఆఫీసు, 5. డబ్ల్యూహెచ్.జి 253, డి. శ్రీదేవి, ముత్తుకూరు, 6. డబ్ల్యూహెచ్.జి -187, పి.శివ కుమారి, సి సి యస్ అను హోంగార్డులకు ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ అందించి, అభినందించినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ,(అడ్మిన్), (క్రైమ్స్), (ఏ ఆర్), డి ఎస్పీ (హెచ్.జి), డిఎస్పీ నెల్లూరు టౌన్, ట్రాఫిక్, ఆత్మకూరు, ఎస్సీ/ఎస్టీ సెల్-2, డిఎస్పీ-ఏ అర్, యస్ బి సిఐ 1,2, ఆర్ ఐ- హెచ్.జి,అడ్మిన్, ఎ యస్ యస్, ఇతర పోలీసు అధికారులు, హెచ్.జి సిబ్బంది పాల్గొన్నారు.

## విపత్తులను కూడా రాజకీయం చేయడం తగదు.

## - శవాలు పై చిల్లర ఏరుకునే వ్యక్తి చంద్రబాబు.



విడవలూరు మేజర్ న్యూస్. తుఫాను వంటి విపత్తులను కూడా రాజకీయం చేయడం చంద్రబాబుకు తగదని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు మండల కేంద్రమైన విడవలూరు తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా తొలుత అన్ని శాఖల అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు శవాలపై కూడా చిల్లర వేరుకునే వ్యక్తిని ఘాటుగా విమర్శించారు విపత్తుల సమయంలో అధికారులకు ప్రభుత్వానికి సూచనలు చేయాల్సిన వ్యక్తి దిగజారుడు రాజకీయం చేస్తూ ఆరోపణలు చేయటం తగదన్నారు తుఫాను వస్తుందని ప్రకటించిన నాటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించిందని గుర్తు చేశారు దీంతో రెవెన్యూ పంచాయతీ మెడికల్ సచివాలయం అగ్రికల్చర్ తదితర శాఖల అధికారులంతా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వాళ్ళ క్షేమం కోసం పరితపించారని గుర్తు చేశారు ఇలాంటి విషయాలు మర్చిపోయిన చంద్రబాబు దానిని కూడా రాజకీయం చేస్తూ విమర్శలు చేయడం తగదు అన్నారు ఇప్పటికైనా ఇలాంటి అలవాట్లు మానుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్సీపి కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి జడ్పిటిసి లక్ష్మయ్య ఎంపీపీ భవనమ్మ నాయకులు అచ్యుత్ రెడ్డి భాను రెడ్డి శ్రీహరి రెడ్డి వాసు నవీన్ కుమార్ రెడ్డి తిరుపతి తహసిల్దార్ రమాదేవి ఎంపీడీవో శ్రీనివాసులు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

## దేశానికి గొప్ప మార్గ నిర్దేశకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.... బహుజన సమాజ్ పార్టీ



దక్కిలి మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత బడుగుల ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పలువురు నివాళు లు అర్పించారు. ఈ సందర్భముగా బహుజన సమాజ్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జి జోరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్గ నిర్దేసుకుడని ఆయన రచించిన రాజ్యాంగం సర్వజనులకు హితమని విభిన్న మతాలు కులాలు తెగలు వర్గాలు ఎన్ని ఉన్న దేశం సమైక్యంగా ఉండడానికి రాజ్యాంగం అందుకు కారణమన్నారు. తన జీవితాంతం పేద ప్రజలు దళితులు హక్కుల కోసం పనిచేశారని పేద వర్గాలు ఈ దేశంలో సమానంగా గౌరవం పొందాలని, ఆర్థిక అసమానతలు అధికమించి రాజ్యాధికారం అందుకోవాలన్న తన చిరకాల కోరిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.మునిరత్నం, మధు, యలకచర్ల శ్రీనివాసులు,ముజీబ్, దందోలు కృష్ణ, వీరభద్రయ్య,ప్రసాద్ తదితరులు మరియు ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు

## బోగోలు లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం.

బోగోలు మేజర్ న్యూస్:-అంబేద్కర్ ఇండియా మిషన్ కావలి డివిజన్ ఆధ్వర్యంలో బోగోలు లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కావలి డివిజన్ కన్వీనర్ బత్తుల రవిచంద్ర అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి విచ్చేసిన అంబేద్కర్ ఇండియా మిషన్ జిల్లా కో కన్వీనర్ కట్టిపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ గారు దళితుల కోసం చేసిన సేవలు మరువలేమని మాన్య శ్రీ పి వి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రమంతా ఈరోజు అంబేద్కర్ ఇండియా మిషన్ ద్వారా బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ గారి వర్ధంతి ని నిర్వహిస్తున్నామని దళితులందరు ఏకమై అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని అమలు పరిచే విదంగా అడుగులు ముందుకు వేయాలని అన్నారు. బత్తుల రవిచంద్ర మాట్లాడుతూ అంబేద్కర్ ఇండియా మిషన్ అజెండా మన వాద,మన పంచాయితీ,మన పాలన అనే నినాదాన్ని గ్రామ గ్రామానికి ప్రతి కార్యకర్త తీసుకెల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోళ్ల హరిబాబు పెంచలయ్య మోహన్ బాబు ఏ రవి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యాలయంలో అంబేద్కర్ కు ఘన నివాళులు.



**కావలి మేజర్ న్యూస్:** పట్టణంలో అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైసీపీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంబేద్కర్ అమర్ హై.. అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తా అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని ఆయనను ఆదర్శంగా తీసుకొని పరిపాలన సాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితులకు పిఎస్ఆర్ ట్రస్ట్ చేయూత.



**కావలి మేజర్ న్యూస్:** ఇటీవల కావలి పట్టణంలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలు, తుఫాన్ వలన కావలి రూరల్ ప్రాంతాలలో ఇబ్బంది పడుతున్న ప్రజలను పిఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పసుపులేటి సుధాకర్ ఆదేశాల మేరకు కావలి పిఎస్ఆర్ ట్రస్టు బృందం రూరల్ ప్రాంతాల్లో పర్యటించి, అక్కడ మత్స్యకారుల యొక్క అవసరాలు తెలుసుకొని తుఫాన్ కారణంగా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తూ మూడు రోజుల నుంచి వరుసగా ఆ బృందం పర్యటిస్తుంది. అయితే తుఫాన్ కారణంగా కొన్ని కుటుంబాలు నష్టపోయిన వారికి ట్రస్టు బృందం సహాయం అందిస్తున్నారు. అనంతరం వాళ్ళ వారు మాట్లాడుతూ, ప్రజలకు ఎప్పుడు ఏ అవసరత వచ్చినప్పటికీ పిఎస్ఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితులు పీఎస్సార్ ట్రస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు న్యాయవాదు లు నివాళులు.



**కావలి మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా కావలి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. న్యాయశాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలు రాజ్యాంగం పరిరక్షణ బడుగు బలహీన వర్గాలకు ఆయన కల్పించిన హక్కులను గుర్తు చేశారు. ఆయన రాసిన రాజ్యాంగాన్ని ప్రస్తుతం పరిపాలన సాగిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారు అసోసియేషన్ సెక్రెటరీ ఎం జై ప్రకాష్ న్యాయవాదులు ఎస్ ఎక్స్ కెనడి, వై వెంకటేశ్వర్లు, ప్రసన్నకుమార్, నరసింహారావు, సాయి ప్రసాద్, రామకృష్ణ శర్మ, శ్రీనివాసులు, జయలక్ష్మి మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగాన్ని తిరిగి తీసుకువస్తాం - మాలేపాటి.



**కావలి మేజర్ న్యూస్ :** కావలి పట్టణంలో బుధవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణ ట్రంక్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద అధిక సంఖ్యలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ శ్రేణుల సమక్షంలో ఘనంగా నివాళులు అర్పించు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ బి.ఆర్ అంబేద్కర్. అమర్ రహే బి.ఆర్ అంబేద్కర్ కొనసాగిస్తాం అంబేద్కర్ ఆశయాలను అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా రాజారెడ్డి రాజ్యాంగంతో వైకాపా ప్రభుత్వం పాలన సాగిస్తోందని, దేశంలో ఎక్కడా లేని విధంగా దళితులు, బలహీన వర్గాలపై దాడులు, అఘాయిత్యాలను ప్రోత్సహిస్తూ, వారికి అందుతున్న సంక్షేమ పథకాలను రద్దు చేస్తూ అరాచక పాలన చేస్తుందని దుయ్యబట్టారు. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించారని, 1956 డిసెంబర్ 6వ తేదీన మరణించారని, ఆయనను ఎప్పటికీ మరువలేమంటూ స్మరించుకున్నారు.

భారతదేశ రాజ్యాంగాన్ని నిర్మించిన ఆ మహానుభావుడి ఆశయాలను టిడిపి శ్రేణులు ఎల్లప్పుడూ ఆచరిస్తారని తెలియజేశారు. అంబేద్కర్ కృషి వల్లే అంటరానితనం దూరమైందని, న్యాయ శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన అనుభవంతో భారత రాజ్యాంగాన్ని నిర్మించారని పేర్కొన్నారు.

అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం కు పూర్తి వ్యతిరేకంగా ఓ ప్రత్యేక రాజ్యాంగాన్ని రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అమలు చేస్తోందని, తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని తెలిపారు.

# మహా పరినిర్వాన్ దివస్



**నెల్లూరు మేజర్ న్యూస్** సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ విఆర్ సెంటర్ నందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి విగ్రహానికి మాలలు వేసి జనసేన పార్టీ తరఫున ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేసిన మహా పురుషుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా దేశం లో ఉన్న అప్పటి అసమానతలు రూపుమాందే మాపేందుకు కృషిచేసిన స్వాతంత్ర సమరయోధుడు భారత రాజ్యాంగ రూపకర్త సామాజిక అభివృద్ధి కోసం పోరాటం చేసిన వీరుడు స్మరిస్తూ జనసేన పార్టీ తరఫున నివాళులర్పిస్తున్నాం ప్రపంచం గర్వించదగ్గ స్థాయిలో భారత రాజ్యాంగం నిర్మించిన శ్రీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు సమాజం లో మనకున్న హక్కులనే కాక పౌరులు చేయాల్సిన విధులు, బాధ్యతలు గుర్తు చేసిన మహనీయుల బాటలో ప్రయాణిస్తూ ఆయన ఉన్నత ఆశయమైనట్లు అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు అందే విధంగా పనిచేస్తున్న జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మా నాయకులు కొణిదల నాగబాబు అజయ్ వేములపాటి నాదెండ్ల మనోహర్ బాటలో ప్రయాణిస్తూ జనసేన పార్టీ ఆశయాలను ప్రజలకు చేర వేసే విధంగా కష్టపడి ప్రజా ప్రభుత్వ ఏర్పాటు కు మద్దతు పలకాలని తెలియజేస్తూ మహా పురుషునికి ఘన నివాళు లర్పిస్తున్నాం...అని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వర మౌనిష్ కేశవ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్ సిటీ కార్యదర్శి హేమచంద్ర యాదవ్ ఖలీల్ షాజహాన్ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఎంపీ ఆదాల ఘన నివాళి



## భారతదేశం ప్రశాంతంగా ఉందంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దయవల్లేఁ యంపి ఆదాల

## జిల్లా వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహణ

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్......** భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషిచేసిన మహానుభావులు, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే పేద బడుగు బలహీన వర్గాలకు నేడు న్యాయం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఆనాడు ఎంతో దూరదృష్టితో ఆలోచించి భారతదేశంలో వ్యత్యాసాలు, భేదభిప్రాయాలు, అసమానతలు ఉండకూడదని అందరూ సమానంగా ఉండాలన్న మంచి ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేయడం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మేధోశక్తికి నిదర్శనం అన్నారు. భారతదేశం నేడు ప్రశాంతంగా ఉందంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దయవలెనని యంపి ఆదాల అన్నారు. ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కోరుకుంటూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పిస్తున్నామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, ఏసునాయుడు, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్లు బొబ్బల శ్రీనివాస్ యాదవ్, జానా నాగరాజుగౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఓట్టురు సుధాకర్ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ తాటిపత్రి వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు సిహెచ్ సూరిబాబు, వేలూరు శ్రీధర్ రెడ్డి, పచ్చ రవి, కొండేటి శివారెడ్డి, వారాల లక్ష్మీ నారాయణ, తాళ్లూరు సురేష్ బాబు, మైపాడు అల్లాబక్షు, తలారి విటల్ బాబు, మంద బాబు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావంతో నష్టపోయిన పచ్చిమిర్చి రైతు కురుగొండ్ల రమేష్.



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ప్రభావంతో నాయుడుపేట మండలంలోని మిట్ట కండ్రిగ గ్రామ రైతు కురుగొండ్ల రమేష్ పచ్చిమిర్చి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది మిట్ట కండ్రిగ గ్రామంలో సుమారు 3.5 ఎకరాలలో రైతులు పచ్చిమిర్చి సుమారు 5 లక్షల రూపాయలు నష్టం వాటిల్లినట్టు తెలియజేశారు చేతి కందిన పంట తుఫాన్ పరంగా నష్టం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన గురవుతున్నారు . గాలి వానకు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆ గ్రామ రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించి వెళ్లారని త్వరలో పరిహారాన్ని అందించి రైతులను ఆదుకోవాలని తెలియజేస్తున్నారు పచ్చిమిర్చి తోట సాగుకు ఎకరాకు సుమారు లక్ష 50వేల రూపాయలు రూపాయలు ఖర్చు అవుతుందని ఈ పరిస్థితులలో కనీస పెట్టుబడులు కూడా సంపాదించుకోలేమని తెచ్చిన అప్పులు కూడా తీర్చే పరిస్థితి లేదని ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ రైతులు వాపోవుచున్నారు

## భారత రాజ్యాంగ నిర్మాత మహనీయులు అంబేద్కర్ కు నివాళులర్పించిన కటకం దీపిక





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా నాయుడుపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసులు ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఆ మహనీయునికి ఘన నివాళు లర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి. మున్సిపల్ కౌన్సిలర్ దారా రవి. మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ అర్బన్ సచివాలయ కన్వీనర్ చదలవాడ కుమార్. వైసీపీ సీనియర్ నాయకులు బైన మల్లికార్జున్ రెడ్డి. తోట చంద్రారెడ్డి. ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కటకం జయరామయ్య . వైసిపి నాయకులు పేర్నాటి రాహుల్ .వైసీపీ నాయకులు ఉన్నారు.

# అమ్మా గంగమ్మతల్లి మా చెరువును కాపాడమ్మా

**మిచౌంగ్ తుఫాన్ తో పొంగి పొర్లుతున్న చెంబేడు చెరువు**

**చెరువును కాపాడాలంటూ గంగమ్మకి ప్రత్యేక పూజలు**

**అధికారులు చెరువుపై తగు చర్యలు తీసుకోవాలని**

**గ్రామస్తులు కోరుతున్న వైనం**

**చెరువు ఎక్కడ తెగిపోతుందేమోని**

**భయపడుతున్న గ్రామస్తులు**



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**జీవన గమనానికి కల్పతరువులుగా ఉండాల్సిన చెరువు లు వరదనీటితో వణికిస్తు న్నాయి. బతుకుదెరువుకు బాటలు వేయాల్సిన తటాకాలు ప్రజలు తల్లడిల్లేలా పరిణమిస్తున్నాయి. ఇటీవల కురుస్తున్న మిచౌంగ్ తుఫాన్ భారీ వర్షాలతో నిండుకుండల్ని తలపిస్తున్నాయి. కట్టలు తెంచుకుంటున్నాయి.ఇప్పటికే ప్రమాదకర స్థాయిలో నిండిన మండలంలోని చెంబేడు చెరువు ఎప్పుడు తెగుతాయోననే భయంతోప్రజలు క్షణమొక యుగంగా గడుపుతున్నారు.గతంలో కూడ చెంబేడు చెరువు తెగిపోయే స్థితిలో ఉనిందని గ్రామస్తులు చెప్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని స్థానిక వైసీపీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం ఆధ్వర్యంలో చెరువు వద్ద గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు.గంగమ్మ తల్లి నువ్వు నిలువమ్మా అంటూ మా చెరువును కాపాడమ్మా అంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇలాంటి ప్రమాదకరమైన స్థితిలో ఉన్న చెరువుపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఆ భయానక పరిస్థితి నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న సమయంలో మరోసారి భారీ ర్షా లు కురిస్తే మాత్రం చాలా చెరువులు తెగిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు బోరున విలపిస్తున్నారు.

# పి ఎమ్ ఆర్ ఎర్త్ మూవర్స్ అధినేత పోచారెడ్డి మహేష్ రెడ్డి. దాతృత్వం





**మీచౌంగ్ తుఫాన్ బాధితులకు భోజనాలు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు**

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**నెల్లూరు- చెన్నై జాతీయ రహదారిపై సుమారు వందలాది వాహనాలు.. వరద ప్రవాహానికి రోడ్లు దెబ్బతిని ఎటు వెళ్లలేని పరిస్థితితుఫాను కారణంగా రహదారికి ఇరువైపులా... దుకాణాలు గానీ హెూటల్స్ గాని అన్ని మూతపడ్డాయి .ఇలాంటి సమయంలో మహిళలు పిల్లలు లిలారీ డ్రైవర్లు,ప్రయాణికుల ఇబ్బందులు తెలుసుకున్న నాయుడుపేటకు చెందిన పిఎంఆర్ ఎర్త్ మూవర్స్ అధినేత పోచారెడ్డి. మహేష్ రెడ్డి.సుమారు 500 మందికి వెజిటేబుల్ బిర్యాని వండించి...తనే స్వయంగా వడ్డించి...సమాజ సేవకు నేను సైతం అంటూ నలుగురికి ఆదర్శప్రాయంగా నిలిచాడు.నాయుడుపేట నుండి.. సూళ్లూరుపేట టోల్ ప్లాజా వరకు తన మహీంద్రా వాహనంలో డ్రైవర్లకి, ప్రయాణికులకు,భోజనం అందిస్తూ సుమారు 14 కిలోమీటర్ల వరకు సాగింది ఆయన ప్రయాణం తనే కాదు...తన చుట్టూ ఉన్న నలుగురు. బాగుండాలనే మనస్తత్వం ఆయనది..అదే నన్ను ముందుకు నడిపిస్తుంది అంటారు ఆయన ఇక ఆయన వెంటే ఉంటూ.. ఆయన చేసే ప్రతి కార్యక్రమానికి తమ ప్రోత్సాహాన్ని అందిస్తూ పిబిఎన్ బ్రిక్స్ అధినేత నరసింహులునాయుడు,కె ఆర్ కె ట్రాన్స్పోర్ట్.చంగయ్యయాదవ్కే సి వై ట్రాన్స్పోర్ట్ చిరంజీవి,ఎన్.ఎం.ఆర్ మునీంద్ర..లు ఆయన వెంట నడుస్తున్నారు..ఆ దేవుడి చల్లని చూపు నాపై ఉంటే ముందు ముందు ఇలాంటివి ఎన్నో కార్యక్రమాలు చేస్తాననిదగ్ధ స్వరంతో వినయంగా.. చెబుతుంటాడు మహేష్ రెడ్డినలుగురికి ఉపయోగపడే సమాజ సేవా కార్యక్రమాలు చేసే మహేష్ రెడ్డి లాంటి వారు చల్లగా ఉండాలని ఆ దేవుడే కాదు.. ఆయన ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ కోరుకుంటారులి మంచి ఎక్కడున్నా మంచిగానే ఉంటుంది....

# ధోబీ ఘాట్ ఏర్పాటుకు రజకుల డిమాండ్.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**ఏపీ రజక వృత్తి దారుల సంఘం నాయుడుపేట మండల అధ్యక్షుడు కళ్ళత్తూరు రమణయ్య అధ్యక్షతన నాయుడుపేట వెదనపర్తి సుందరరామిరెడ్డి భవన్ నందు బుధవారం నాడు రజకుల సమావేశం జరిగినది. ఈసమావేశంలో అధ్యక్షులు కళ్ళ త్తూరు రమణయ్య, కార్యదర్శి అక్కరపాక పుట్టయ్య మాట్లాడుతూ రజకవృత్తి దారులకు సబ్సిడీ పై రుణాలు మంజురు చేయాలని డిమాండ్ చేసారు. మీచౌంగ్ తుఫాన్ థాటికి తుమ్మూరు గ్రామంలో రజకుల ఇళ్లలోకి నీరు రావడంతో వాషింగ్ సామాను,ఆహారం సామాగ్రి, ఎలక్ట్రికల్ వస్తువులు, పూర్తిగా దెబ్బతిని జీవనం లేక రోడ్డు మీద కట్టుబట్టలతో రజకుల ఉన్నారని దీనవల్ల జీవనోపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తపరిచారు. వారికి అవసరమైన ఆర్థిక సహాయం చేసి రజకుల జీవనోపాధికి తొడ్పడాలని కోరారు. అదేవిధముగా రజకుల అభివృద్ధికి దొభిఘాట్ ఏర్పాటు చేయాలని, దోబి ఘాట్ మంజూరు కొరకు అధికారులు కి ఎన్ని సార్లు అర్జీ రూపంలో మోరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోతున్నదని ఆవేదన వ్యక్తపరిచారు . ఇప్పటికైనా తహసీల్దారు, కమీషనర్ స్పందించి దొభిఘాట్ ఏర్పాటు కు సహకరించాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమం లో చీపినేటి మోహన్ , ఓజిలి.వీరాస్వామి, నంద్యాల. చెంగయ్య, చెంబెటి, శ్రీనివాసులు, బాబు, లక్ష్మయ్య తదితర రజక సంఘ నాయకులు పాల్గొన్నారు.

# భారతజాతికి చిరస్మరణీయుడు అంబేద్కర్ -ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** భారతరాజ్యాం నిర్మాత, ప్రపంచమేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారతజాతికి చిరస్మరణీయుడని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన తమ కార్యాలయంలో భారతరాజ్యాంగ నిర్మాత, ప్రపంచమేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి విక్రమ్‌రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగం రూపకల్పనలో కీలకపాత్ర పోషించారని, దాంతో అన్నివర్గాలకు సమన్యాయం జరుగుతుందని, పాలన సజావుగా సాగుతుందన్నారు. పేదవర్గాలకు ఆయన రిజర్వేషన్, ఓటుహక్కు, ఇతర పలు హక్కులను కల్పించారని, అన్నివర్గాలకు అవసరమైన విధివిధానాలు రాజ్యాంలో రూపొందించిన మేధావి అని ఎమ్మెల్యే కొనియాడారు. ధర్మశాస్త్రపండితుడుగా, భారతరాజ్యాంగ నిర్మాతగా, రాజకీయనేతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖామంత్రిగా ఆయన అందించిన సేవలు అందరికీ ఆదర్శంగా భావించాలని విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్రనాయుడు, పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుఫాన్ నష్టపరిహార చర్యలు త్వరితగతిన చేపట్టాలి



## -కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే మేకపాటి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో ఇటీవల తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టాలను వెంటనే అంచనాలు వేసి త్వరితగతిన సాయమందించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్‌ను కోరారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి బుధవారం కలెక్టర్ హరినారాయణన్‌ను కలిసి తుఫాన్ నష్టాలగురించి చర్చించారు. నియోజకవర్గంలో పొగాకు, మిర్చి, మొక్కజొన్న పంటలు, వరినారుమళ్ళు దెబ్బతిన్నాయని, ఆయా మండలాల రైతులు తన దృష్టికి తెచ్చారని ఎమ్మెల్యే వివరించారు. ఏఎస్‌పేట మండలంలో దాదాపు 350 ఎకరాల్లో మొక్కజొన్న పంట దెబ్బతిన్నదని వివరించారు. మర్రిపాడు, అనంతసాగరం, చేజర్ల మండలాల్లో రోడ్లు దెబ్బతిన్నాయని, సంబంధిత అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందించాలని, విద్యుత్‌స్థంభాలు, రోడ్లు దెబ్బతిన్నచోట వెంటనే పునరుద్ధరించాలని ఆయన కోరారు. పునరావాసకేంద్రాల్లో చేర్చినవారికి అధికారులు పూర్తి సహకారమందించారని, వర్షం తగ్గినందున వారిని ఇళ్ళకు తరలించాలని, ముఖ్యమంత్రి ఆదేశించిన ప్రకారం నగదు అందజేయాలని విక్రమ్‌రెడ్డి కలెక్టర్ హరినారాయణన్‌ను కోరారు.

# అంబేద్కర్ ఆశయసాధన అందరి ధ్యేయం కావాలి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచమేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయసాధన అందరి లక్ష్యం కావాలని, అంబేద్కర్ భరతజాతికి చిరస్మరణీయుడని జిల్లా యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు వన్నపం నాగరాజు పేర్కొన్నారు. బుధవారం నాగరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్టాండువద్ద డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి నాగరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరాజ్యాం రచించి భారతదేశ పాలనకు దిశానిర్ధేశం గావించిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని, ఆయన అణగారిన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం రాజ్యాంగంలో ప్రత్యేక సూచనలు చేశారని, దళిత, బడుగు,బలహీనవర్గాల, పీడిత వర్గాల సంక్షేమం, అభ్యున్నతి లక్ష్యంగా, వారి హక్కుల పరిరక్షణ ధ్యేయంగా, సమాజంలోని అందరి సర్వసమానత్వం ఆశయంగా కృషిచేశారని పేర్కొన్నారు.



ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసపల మస్తానయ్య, ఏసిపోగు దాసు, ఆర్.ప్రసాద్, ఎస్‌డి.రసూల్, కాంగ్రెస్, యువజనకాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతరాజ్యాంగరచయిత -పాలనకు దిక్సూచి అంబేద్కర్



## - జనసేననేత శ్రీధర్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగాన్ని రచించి దేశపరిపాలనకు దిక్సూచిగా నిలిచిన ప్రపంచమేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండు వద్ద డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశంలో అణగారిని ప్రజల అవస్థలు అధ్యయనం చేసి వారి అభ్యున్నతి కోసం అనేక విదాలుగా శ్రమించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందరి మదిలో చిరస్మరణీయుడని,ఆయనను స్మరించుకోవడం కర్తవ్యమని పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ విద్యార్థిదశలో అనేకానేక ఇబ్బందులు, అవమానాలు పడినా అత్యంత ఉన్నతచదువులు చదివి ప్రపంచమేధావిగా పేరుగాంచారని, భారతరాజ్యాంగాన్ని రచించి దేశపరిపాలనకు దిక్సూచి రూపొందించారని శ్రీధర్ పేర్కొన్నారు. పీడిత ప్రజల బాధలన్నీ గుర్తించిన డాక్టర్ అంబేద్కర్ వారి బాగోగులకోసం అనేక యత్నాలు చేశారని, రాజ్యాంగంలో వారి అభ్యున్నతికి అనేక సూచనలు చేశారని, రిజర్వేషన్ సౌకర్యం కల్పించారని ఆయన పేర్కొన్నారు. వివక్షలు,వైషమ్యాలు చోటుచేసుకున్న భారతదేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా మానవహక్కులతో బ్రతకడం, రాజ్యాంగబద్ధం చేసిన ఘనుడు అంబేద్కర్ అని కొనియాడారు. విలువలతో కూడిన హక్కుల ప్రదాత, ఓటు హక్కుతో రాజును,పేదను సమాంతరంగా నిలిపిన సమానత్వసాధకుడు, స్త్రీజాతికి మనుధర్మశాస్త్రసంకెళ్ళనుండి విముక్తికల్పించిన ఘనుడు డాక్టర్ అంబేద్కర్ అని శ్రీధర్ పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో జనసేన నాయకులు ,పలువురు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడుగా మారిన కౌన్సిలర్ సూరా

## -స్వంతంగా సమకూర్చిన బ్లీచింగ్

## -స్వయంగా చల్లి నిరసన



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రజాప్రతినిధిగా ఎన్నుకున్న ప్రజలు దోమలతో ఇబ్బందిపడుతున్న పరస్థితిని గమనించిన వారికోసం ఆవార్డుకు ప్రాతినిధ్యం వహిస్తున్న కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి స్వంత నిధులతో బ్లీచింగ్ సమకూర్చడంతోపాటు బుధవారం తానే కార్మికుడుగా మారి బ్లీచింగ్ చల్లి పాలకులపై తమ నిరసన వ్యక్తం చేశారు. ఏళ్ళతరబడి తమ వార్డులో కనీసం బ్లీచింగ్ చల్లడం, మలాథియాన్‌ను పిచికారి చేయించడం జరగనేలేదని, గతంలో కూడా ఆయన స్వంతంగా బ్లీచింగ్ సమకూర్చడంతోపాటు ఆయనే స్వయంగా తన వార్డు పరిధిలోని రోడ్లవెంబడి, సైడుకాలువల్లో బ్లీచింగ్‌ను చల్లారు. కానీ అప్పటినుండి కూడా మున్సిపాలిటీ తరపున బ్లీచింగ్ చల్లనందున ఐదారు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు దోమలబెడదతో తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని గుర్తించిన కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి స్వంతంగా బ్లీచింగ్ కొనుగోలు చేసి ఆయనే స్వయంగా కార్మికుడుగా మారి కాలువల్లో, రోడ్లవెంబడి బ్లీచింగ్ చల్లారు. ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న పాలకులు, అధికారుల వైఖరికి ఆయన ఈ కార్యక్రమంతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా భాస్కరరెడ్డి మాట్లాడుతూ 20వవార్డు ప్రజలు గత స్తానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఆదరించి ప్రజాప్రతినిధిగా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకున్నారని, కానీ ఈ వార్డు అభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి, ప్రజారోగ్యపరిరక్షణకు అధికారులకు విన్నవిస్తూనే ఉన్నా, కౌన్సిల్ సమావేశాల్లో అడుతూనే ఉన్నా ఏమాత్రం సహకరించడంలేదని, కనీసం తమ వార్డులో బ్లీచింగ్ కూడా చల్లేపరిస్థితి లేనందున తానే స్వయంగా బ్లీచింగ్ చల్లి నిరసన వ్యక్తం చేశానని సూరా పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులకు కనువిప్పు కలగాలని, తమ వార్డు అభివృద్ధికి సహకరించాలని, ప్రజారోగ్యపరిరక్షణకు చర్యలు తీసుకోవాలని భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పేరెంట్స్‌కమిటీ చైర్మెన్ ఒంటేరు మల్లికార్జున, నాగులూరు చిన్నబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరటంపాడు హైస్కూల్లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం కరటంపాడులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రపంచమేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ అంబేద్కర్ భారతరాజ్యాంగాన్ని రూపొందించడం, అణగారిన ప్రజల అభ్యున్నతి కోసం తీవ్రంగా యత్నించడం తదితరాలను వారు విద్యార్థులకు వివరించి ఆయనను కొనియాడారు. భారతరాజ్యాంగాన్ని రచించిన ప్రపంచమేధావి డాక్డర్ అంబేద్కర్ అని వారు పేర్కొన్నారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేశారని, వారి అభివృద్ధిని ఆకాంక్షించి అనేక నిర్ణయాలను రాజ్యాంగంలో రూపొందించారని పేర్కొన్నారు. ఆయన ఆశయసాధన అందరి లక్ష్యం కావాలని, అదే ఘననివాళి అని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఘనంగా సన్మానించిన ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్



**వింజమూరు మేజర్ న్యూస్**ప్రపంచ మట్టి దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని వింజమూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ చీఫ్ మేనేజర్ వై రామకృష్ణ బ్యాంకు పరిధిలోని ముఖ్య రైతులను ఎంచుకొని వారిని ఘనంగా సన్మానించారు బుధవారం బ్యాంకు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువా కప్పి రైతులను సన్మానించి గౌరవించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల మరియు నీరు జీవనాధారం అని మానవ మనుగడ మట్టి మరియు విలువైన అనుసంధానాలపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు మన ఆహారంలో 95 శాతానికి పైగా ఈ రెండు ప్రాథమిక వనరుల నుండి ఉద్భవించాయని తెలిపారు నేల నీరు తమ మొక్కల ద్వారా పోషకాలను పోషించడానికి ముఖ్యమైందని తెలిపారు మన పర్యావరణ వ్యవస్థలను ఒకదానితో ఒకటి బంధిస్తుందని తెలిపారు ఈ సహజీవ సంబంధమే మన వ్యవసాయ వ్యవస్థలకు పునాదిగా ఉంటుందన్నారు వాతావరణం లోని మార్పు మరియు మానవ కార్యకలాపాల నేపద్యంలో మనం నేలలు క్షీణిస్తున్నాయని మన నీటి వనరులపై అధిక ఒత్తిడిని కలిగిస్తున్నాయని తెలిపారు కోత సహజ సమతుల్యతను దెబ్బతీస్తుందన్నారు అన్ని రకాల జీవులకు నీటి చౌరబాటు మరియు లభ్యతను తగ్గిస్తుందని తెలిపారు కనీస సాగు పంట మార్పిడి సేంద్రీయ పదార్థాల జోడింపు వంటి స్థిరమైన నేల నిర్వహణ పద్ధతులు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం కోతలు మరియు కాలుష్యాన్ని తగ్గించడం నీటి చౌరబాటు మరియు నిల్వలను మెరుగుపరచడం ఈ పద్ధతులు నేల మరియు జీవవైవిద్యాన్ని సంరక్షిస్తాయని తెలిపారు కావున ప్రస్తుతం భూమి సత్తువ తగ్గడం వల్ల రైతులకు సరైన పంట దిగుబడి లేక గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్నారని తెలిపారు కావున రైతులు సేంద్రియ పదార్థాలను వాడుకొని నేలను సారవంతంగా చేసుకోవాలని తెలిపారు అందువల్ల భూమి సారవంతమై మేలైన పంటలను దిగుబడిగా వస్తుందని తద్వారా రైతులు తన జీవనోపాధిని పెంపొందించుకోవచ్చు అన్నారు అనంతరం రైతులను ఘనంగా సన్మానించారు పోలు కృష్ణారెడ్డి గంగిరెడ్డిపాలెం రెడ్డి కృష్ణారెడ్డి పాలెం నిమికంటి వెంకటేశ్వర్లు జరా వారి పాలెం కర్నాటి శ్రీనివాసులు వట్టి గుండాల చెంచు కృష్ణారెడ్డి తమిద పాడు లింగాలదిన్నె మాధవరెడ్డి మల్లారెడ్డి పల్లె బక్క బాబు వీర్నకొల్లు మరియు బక్క బాబు వీర్నకొల్లు రైతులను ఘనంగా సన్మానించిన వారిలో ఉన్నారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది గురువారెడ్డి తదితరులు ఉన్నారు

# డిసెంబర్ 15 నుండి ఆడుదాం ఆంధ్ర ఆట



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులో బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర ఆట కార్యక్రమం డిసెంబర్ 15 నుండి ప్రారంభమవుతుందని ఎంపీడీవో ఎం రాజేష్ బాబు నియోజకవర్గ ఇంచార్జి ఎన్ ప్రభాకర్ రెడ్డి మండల ఇన్చార్జి అంజయ్య పాఠశాల పిడి ఎం తిరుపాల్రెడ్డి తెలిపారు ఈ క్రీడలు ముందుగా సచివాలయ పరిధిలో జరుగుతాయని అవి కాబట్టి కోకో వాలీబాల్ క్రికెట్ షటిల్ బ్యాట్మెంటన్ నందు పోటీలు ఉంటాయన్నారు ఈ పోటీలకు ప్రతి సచివాలయం నుండి ఒక్కో గేమ్ కు రెండు జట్టుల చొప్పున పురుషులు మహిళలు పాల్గొనాలని తెలిపారు ఈ ఆటలో సచివాలయ స్థాయి అందులో విజేతలైన వారు మండల స్థాయి అందులో గెలుపొందిన వారు నియోజకవర్గ స్థాయి అందులో గెలుపొందిన వారు జిల్లాస్థాయి జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయిలో ఆడాల్సి ఉంటుందన్నారు డిసెంబర్ 15 నుండి ఫిబ్రవరి 3 వరకు జరిగే ఈ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు బుధవారం క్రీడా సామాగ్రి కిట్టును అందజేశారు సచివాలయాలలో ఉన్న కార్యదర్శులకు ఈ కిట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు

# ఏఎస్ పేటలో వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర



అనుమసముద్రంపేట మండలంలోని అనుమసముద్రం ఏఎస్ పేట సచివాలయ పరిధిలో విక్షిత్ భారత సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రత్యేక అధికారులైన ఎంఈఓ,ఎం.జ్యోతి, ఎంపీడీవో,ఎం.భాస్కర్, ఆధ్వర్యంలో బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఉజ్వల్ ఉచిత గ్యాసు కనెక్షన్లను లబ్ధదారులకు పంపిణీ చేశారు. అనంతరం సంకల్ప ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి పి.భరత్, అనుమసముద్రం సర్పంచ్ కే. హజరతమ్మ,ఏఎస్ పేట షేక్. తాజ్ ఉనిసా జిలాని,పి.ఆర్.ఏ.ఇ.ఖాదర్ మస్తాన్,ఏపీఓ,నారాయణ, హౌసింగ్ ఏఇ.వివేక్, ఏపీ ఎం సతీష్ తదితరులు పాల్గొన్నారు

## తుఫాన్ కారణంగా నిలిన నీరును తొలగిస్తున్న మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్



**కావలి మేజర్ న్యూస్** :కావలి పట్టణంలో గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్ మరియు చెట్లు విపరీతంగా కూలిపోయిన విషయం తెలిసిందే అయితే ముసునూరు వికలాంగుల కాలనీలో తుఫాన్ కారణంగా వికలాంగుల నివసిస్తున్న కాలనీలో గృహాల పక్కన నీరు నిలిచిపోయి వారి గృహాల్లోకి నీరు నిండి ఉన్నందున బాలకృష్ణ రెడ్డి నగర్ మరియు వికలాంగుల కాలనీలో బుధవారం మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అక్కడ ఉన్న నీటిని జెసిబి ద్వారా సిబ్బందితో కలిసి ఒక కాలువని తీసి నీటిని గృహాల్లో లేకుండా ఆ ప్రాంతంలో నివసించే వారికి ఇబ్బంది లేకుండా నీటిని తొలగించారు. అనంతరం అక్కడ చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో ఉన్న సమస్యలు కమిషనర్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కావలి కాలువ ఆయు కట్టు రైతులను ఆదుకోండి..

**సంగం.మేజర్ న్యూస్.**సంగం తహసిల్దార్ కార్యాలయంలో కావలి కాలువ ఆయకట్టు రైతులు తహసిల్దార్ నాగరాజును కలిసి వినతిపత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా తుఫాన్ ప్రభావంతో సోమశిల కు భారీగా వరద నీరు చేరుతున్నడంతో కావలి కాలువ ఆయకట్టు కింద ఉన్న ఏడు గ్రామాల రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సమస్యను పై అధికారులకు తెలియజేస్తామని తహసిల్దార్ నాగరాజు రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఐ ఎ బి తీర్మానం ప్రకారం అధికారులు డెల్టా కింద రైతులకే సాగునీరు అందిస్తున్నారని తెలిపారు. ఐ ఎ బి తీర్మానం సమయంలో సోమశిల లో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున తాము కూడా పంటలు వేసుకోకుండా ఆగిపోయామని అన్నారు. కానీ అదృష్టం తో ఈ రెండు మూడు రోజులు తుఫాన్ ప్రభావంతో జిల్లాలో పలు చెరువులు సోమశిల కు వరద నీరు చేరుతున్నడంతో కావాలి కాలువ ఆయకట్టుకు కూడా సాగునీరు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు పై తాసిల్దార్ విచారణ



**ఉదయగిరి మేజర్ న్యూస్** ఉదయగిరి పట్టణంలోని యూనియన్ రోడ్ లో నివాసం ఉంటున్న మోచే కులం వారికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయు విషయంపై బుధవారం తాసిల్దార్ సానా శ్రీనివాసరెడ్డి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు ఈ సందర్భంగా మోచే కులానికి చెందినవారు మాట్లాడుతూ పట్టణంలో తాము ఏళ్ల తరబడి నివాసం ఉంటున్నామన్నారు 2016 వరకు తమకు రెవెన్యూ అధికారులు ఎస్సీ కేటగిరీ కింద పరిగణిస్తూ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేశారన్నారు ఆ తరువాత ఏడాది నుంచి ధ్రువీకరణ మంజూరు చేశారన్నారు ఆ తరువాత ఏడాది నుంచి ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయలేదన్నారు తాము ధ్రువీకరణ పత్రాలు మంజూరు కాక ఎంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు అనంతరం తాసిల్దార్ విచారణ చేపట్టారు విచారణ నివేదికను జిల్లా ఉన్నత అధికారులు పంపుతామని ఆయన తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం. మేకపాటి



**ఉదయగిరిమేజర్ న్యూస్.**రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యతప్రతిఒక్కరిపై ఉందని ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ భవన్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కులవ్యవస్థ, అంటరానితనం నిర్మూలనకు అలుపెరగని పోరాటాలు చేశారన్నారు. ఆ మహానాయకున్ని ప్రతిఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవనానికి మరమ్మత్తులు చేపట్టాలని, స్మశానానికి స్థలం కేటాయించాలని పలువురు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ జి.ఓబులరెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు తాజుద్దీన్, ఎంపీటీసీ తిరుపతి, సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, ఉప సర్పంచ్ ముర్తుజా. నాయకులు దస్తగిరి, ఎస్థానీ, శ్రీనివాసులరెడ్డి, అశోక్, పెంచలయ్య, రామయ్య, లక్ష్మయ్య రాపల్లి తిరుపతి భాష , చెన్నయ్య, బాలగురవయ్య పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే లక్ష్యంగా సు పరిపాలన పాలన

**ఉదయగిరి మేజర్ న్యూస్.**అన్నివర్గాలకు సమాన ప్రాతినిథ్యం కల్పిస్తూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన, సాగిస్తున్నారని జడ్పిటిసి మోడీ రామాంజనేయులు వైసీపీ మండల కన్వీనర్ గానుగపెంట ఓబులరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తిరుమలాపురం సచివాలయం లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు. కావాలంటే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ కల్లూరి కృష్ణారెడ్డి, ఎం పి డి ఓ ఈ శ్వరమ్మా ఈవోపీఆర్డీ మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ బి.శ్రీనివాసులు, , అంబటి సుబ్బారెడ్డి, బి వెంకటేశ్వర్లు రామాంజి మాలకొండ రెడ్డి జనార్ధన్ మండలనాయకులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కావలి కాలువ ఆయు కట్టు రైతులను ఆదుకోండి..



సంగం.మేజర్ న్యూస్.సంగం తహసిల్దార్ కార్యాలయంలో కావలి కాలువ ఆయకట్టు రైతులు తహాసిల్దార్ నాగరాజును కలిసి వినతిపత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా తుఫాన్ ప్రభావంతో సోమశిల కు భారీగా వరద నీరు చేరుతున్నడంతో కావలి కాలువ ఆయకట్టు కింద ఉన్న ఏడు గ్రామాల రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సమస్యను పై అధికారులకు తెలియజేస్తామని తహసిల్దార్ నాగరాజు రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఐ ఎ బి తీర్మానం ప్రకారం అధికారులు డెల్టా కింద రైతులకే సాగునీరు అందిస్తున్నారని తెలిపారు. ఐ ఎ బి తీర్మానం సమయంలో సోమశిల లో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున తాము కూడా పంటలు వేసుకోకుండా ఆగిపోయామని అన్నారు. కానీ అదృష్టం తో ఈ రెండు మూడు రోజులు తుఫాన్ ప్రభావంతో జిల్లాలో పలు చెరువులు సోమశిల కు వరద నీరు చేరుతున్నడంతో కావాలి కాలువ ఆయకట్టుకు కూడా సాగునీరు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు గుర్తొచ్చేది..జనసేన

**తుఫాను బాధితలకు 100 కుటుంబాలకు ఆహారం అందజేత..**

**ఆత్మకూరు నియోజకవర్గం**

**జనసేన పార్టీ ఇంచార్జ్.. నలిశెట్టి శ్రీధర్..**

**ఆత్మకూరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు.. దాడి భాను కిరణ్...**

**జనసేన పార్టీసంగం మండల నాయకులు.**



సంగం.మేజర్ న్యూస్. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ , జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు, జనసేన పార్టీ జాతీయ మీడియా అధ్యక్షుడు అజయ్ సూచన మేరకు జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ సలహా మేరకు జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు దాడి భాను కిరణ్, హరీష్ (ఎన్. ఆర్ ఐ ) ఆధ్వర్యంలో బుధవారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా
ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండలంలోని లోతట్టు గ్రామాలైన కోలగట్ల, సంగం, అనసూయ నగర్ తదితర గ్రామాలలో సంగం మండలం జనసేన పార్టీ నాయకులు కలిసి మిచౌంగ్ తుఫాన్ బాదిత 100 పైగా కుటుంబాలకు పులిహోర, వాటర్ బాటిల్, బ్రెడ్డు పాకెట్స్ తుఫాన్ బాధితులకుఅందజేశారు. జనసేన పార్టీ ఆత్మకూరు నియోజవర్గ ఉపాధ్యక్షులు దాడి భాను కిరణ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో రోడ్లు అస్తవ్యస్తంగా తయారవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, రానున్న 2024లో జనసేన-తెలుగుదేశం ప్రజా ప్రభుత్వాన్ని మద్దతుగా ప్రజలందరూ ఉండాలనిఆయన తెలిపారు. .జనసేన-తెలుగుదేశం ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యలు తీర్చే దిశగా ఈ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా తుఫాన్ బాధితులను పరామర్శించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఆనందరావు, కృష్ణమోహన్, అనిల్, రవిచంద్ర, జయరాజ్, అనిల్, వంశి, నాగరాజ్, చంద్ర, తదితరులు పాల్గొనడం జరిగినది.

# తుఫాను సహాయక చర్యలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది

వాకాడు మేజర్ న్యూస్ వరద బాధితులను కాపాడి సురక్షిత ప్రాంతానికి చేర్చిన ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది సిబ్బందిని అధికారులను వాకాడు మండల ప్రజలు అభినందిస్తున్నారు.తుఫాను,వరదల కారణంగావాకాడు మండలం బాలిరెడ్డి పాలెం సమీపంలో స్వర్ణముఖి నది పొంగి ప్రవహించడంతోయూనియన్ బ్యాంక్ సమీపంలో ఉన్న ఇల్లు నీట మునిగాయి. కొందరు ఇండ్ల డాబాలపైనే ఉండడంతో వారిని రక్షించేందుకు రెవెన్యూ,పోలీస్ అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగారు.ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం తో పాటు గూడూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం కిరణ్ కుమార్, గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, వాకాడు సిఐ హరికృష్ణ, సురక్షిత ప్రాంతానికి చేర్చారు.

**బాలిరెడ్డిపాలెంలో రెస్క్యూ టీం**

వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం గ్రామం వద్ద స్వర్ణముఖి నది లో వరద ప్రవాహం అధికంగా రావడంతో కట్టకు గండిపడిన కారణంగా గ్రామంలోని యూనియన్ బ్యాంక్ పరిసర ప్రాంతాలు నీట మునిగిన సందర్భంగా ఆ ప్రాంతాలను పరిశీలించేందుకు బుధవారం రెస్క్యూ టీం గ్రామానికి చేరుకుంది



గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ వరప్రసాదరావు తో పాటు తాసిల్దారు నరసింహారావు, ఎంపీడీవో తోట గోపీనాథ్,వివిధ శాఖల అధికారులు గ్రామాన్ని సందర్శించి తుఫాను,వరదల కారణంగా నష్టపోయిన బాధితుల వివరాలను సేకరించారు.

## తుఫాను బాధితులకు మంత్రి కాకాణి పరామర్శ.

**విద్యుత్తు పునరుద్ధరణ పై అధికారులతో సమీక్ష.**

ముత్తుకూరు డిసెంబర్ 6( మేజర్ న్యూస్) తుఫాను బాధిత కుటుంబాలను రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బుధవారం పరామర్శించారు. ముత్తుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన కాలనీలో ఉన్నటువంటి బాధిత కుటుంబాలను మంత్రి పరామర్శించి ఓదార్చరు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అంతకుముందు బ్రహ్మ దేవం గ్రామంలోని విద్యుత్తు సబ్ స్టేషన్ ను ఆయన తనిఖీ చేశారు. అక్కడ విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి మాట్లాడారు. తుఫాను ప్రభావం వల్ల విద్యుత్ శాఖ ఏ మేరకు నష్టం చూసిందని మంత్రి ఆరా



తీశారు. ప్రస్తుతం మండల పరిధిలో విద్యుత్ లేని గ్రామాల గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేసి కరెంటు లేని గ్రామాలకు సత్వరమే సౌకర్యం కల్పించాలని ఆదిశగా మంత్రి ఆదేశాలు ఇచ్చారు. ఈ విషయంపై ఏ ఈ రాంప్రసాద్ రెడ్డితో మంత్రి మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ సుగుణ, స్థానిక నాయకులు అధికారులు తదితరులు ఉన్నారు

**తుఫాను ప్రభావంతో నష్టపోయిన అరటి**

**మరియు తమలపాకు తోటలు**





వింజమూరు మేజర్ న్యూస్ బంగాళాఖాతంలో ఏర్పడిన మిచెంగ్ తుఫాను ప్రభావంతో వింజమూరులోని తమలపాకు మరియు అరటి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది ఎర్రవల్లి పాలెం మూటచింతల పాలెం గ్రామాలలోని సుమారు 100 ఎకరాలలో రైతులు తెలియజేశారు చేతి కందిన పంట తుఫాన్ పరంగా నష్టం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన గురవుతున్నారు అదేవిధంగా లెక్కల వారి పాలెం గ్రామానికి చెందిన సుమారు 20 ఎకరాల తమలపాకు తోటలో గాలి వానకు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆ గ్రామ రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించి వెళ్లారని త్వరలో పరిహారాన్ని అందించి రైతులను ఆదుకోవాలని తెలియజేస్తున్నారు తమలపాకు తోట సాగుకు ఎకరాకు సుమారు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని అదేవిధంగా అరటి తోటకు ఎకరాకు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని ఈ పరిస్థితులలో కనీస పెట్టుబడులు కూడా సంపాదించుకోలేమని తెచ్చిన అప్పులు కూడా తీర్చే పరిస్థితి లేదని ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ రైతులు వాపోవుచున్నారు

# 180 ఎకరాల్లో నేలకొరిగిన వరి పంట లబోదిబోమంటున్న రైతులు



ఉదయగిరి మేజర్ న్యూస్.తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షం కారణంగా వరి పంట సాగు చేసిన మెట్ట రైతులకు తీవ్ర నష్టం చేకూర్చింది. ప్రస్తుతం వరి పంట వెన్ను దశలో ఉండి మరికొన్ని రోజుల్లో పంట ఇంటికి చేరే సమయంలో రైతులను మిచౌంగ్ తుపాన్ మింగేసింది. ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని సీతారామపురం 40, ఉదయగిరి 45, వరికుంటపాడు 95 ఎకరాల్లో వర్షాలకు పంట నష్టపోయినట్లు వ్యవసాయాదికారులు ప్రాథమిక స్థాయిలో గుర్తించారు. ఆరుగాలాలు కష్టించిన అన్నదాతకు ఈ వర్షం కడగండ్లనే మిగిల్చింది. పలు గ్రామాల్లో ఎడతెరిపిలేని వర్షం కురవడంతో వెన్ను, కోత దశలో ఉన్న పంట పూర్తిగా నేలకొరగడంతో రైతన్నలకు కోలుకోలేదని దెబ్బతగిలింది. ఉదయగిరి మండలం కృష్ణంపల్లి, గంగిరెడ్డిపల్లి, గండిపాళెం గ్రామాల్లో వరి పంట తీవ్రంగా దెబ్బతినగా మొలకలు సైతం వచ్చాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఉదయగిరి సల్ డివిజన్ పరిధిలో డిసెంబరు మాసానికి సంబంధించి సాదారణ వర్షపాతం 325 మిల్లీమీటర్లు నమోదు కావాల్సిన ఉండగా 6072 మిల్లీమీటర్లు నమోదైందని అధికారులు తెలిపారు. నష్టపోయిన వంట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిహారం కోసం ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు ఉదయగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు పి., చెన్నారెడ్డి తెలిపారు.

# అధైర్యపడకండి అన్ని విధాల ఆదుకుంటాం - ఎంపి ఆదాల

**- 31వ డివిజన్ రామకోటయ్య నగర్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విస్తృత పర్యటన**

**-రూ.2500లు ప్రభుత్వ ఆర్థిక సహాయం, 20 కేజీలు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ**

**- ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయం అందించండి, ఏ ఒక్క ఇల్లు మిస్ కాకూడదు**

**-సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, రామకోటయ్య నగర్ లోని తుఫాను ప్రభావిత ప్రాంతాలను సందర్శించి, పరిస్థితులను పరిశీలించిన ఆదాల**

**- తుఫానుకు దెబ్బతిన్న ఇల్లు జాబితా వేరుగా, నీట మునిగిన ఇల్లు జాబితా వేరుగా తయారు చేయండి**

**- కొద్దిరోజుల్లోనే సమస్యలకు శాశ్వత పరిష్కారం**

**-రామకోటయ్య నగర్, చౌటమిట్ట( సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ప్రాంతం)లో అరబ్ జాన్, శాంతిలకు ఎంపీ ఆర్థిక సహాయం**

**-సమస్యలు తెలిపేందుకు భారీగా తరలివచ్చిన 31 డివిజన్ ప్రాంత ప్రజలు**



**నెల్లూరు,మేజర్న్యూస్:**నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మిచాంగ్ తుఫాను ప్రభావిత ప్రాంతాలలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి బుధవారం విస్తృతంగా పర్యటించారు. 31వ డివిజన్ లోని రామకోటయ్య నగర్, చౌటమిట్ట(సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ) ప్రాంతాలల్లో స్థానిక డివిజన్ ఇంచార్జీలు బోయిళ్ళ ఆదిరెడ్డి, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, టీవీఎస్ కమల్, ఐరెడ్డి సుబ్బారెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులతో కలిసి తుఫాను ప్రభావిత ప్రాంత ప్రదేశాలను సందర్శించారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి, అధైర్యపడకండి అన్నిటికీ అండగా ఉంటానని భరోసా కల్పించారు. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. తుఫాను వల్ల నీట మునిగిన ప్రతి ఇంటికి రూ. 2500లు ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించడం జరుగుతుందని, అదేవిధంగా ప్రతి ఒక ఇంటికి ఉచితంగా 20 కేజీలు బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు తెలిపారు. తుఫాన్ వల్ల పూర్తిగా దెబ్బతిన్న ఇళ్ల జాబితా వేరుగా, నీటి మునిగిన ఇల్లు జాబితా వేరుగా తయారు చేయాలని అధికారులను, వైఎస్ఆర్సిపి నాయకులను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. ఏ ఒక్కరికి కూడా నష్టపరిహారం మిస్ కాకుండా, 20 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను అందరికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. నాకు ఆర్థిక సహాయం అందలేదని ఏ ఒక్కరు అనేదానికి అవకాశం లేకుండా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సహాయసహకారాలు సంపూర్ణంగా అందాలని ఆ విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీ ఆదాల అధికారులను ఆదేశించారు. రామకోటయ్య నగర్ లో మరో కొద్ది రోజుల్లోనే నూతన కట్ట నిర్మాణం, రోడ్డు పనులను చేయడం జరుగుతుందని ఆ ప్రాంత ప్రజలకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే విద్యుత్, తాగునీటి సౌకర్యాలను పునరుద్ధరించాలని అధికారులను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశించారు. తమ సమస్యలను ఆలకించిన వెంటనే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని స్పష్టమైన హామీ ఇచ్చిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఆయా ప్రాంత ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి రామకోటయ్య నగర్ కు చెందిన అరబ్ జాన్, చౌటమిట్టకు చెందిన శాంతి అనే మహిళకు ఆర్థిక సహాయాన్ని అందించారు. 31వ డివిజన్లో పర్యటించిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. సమస్యను చెప్పిన వెంటనే తీర్చగల సత్తా ఉన్న నాయకులు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి అని ఈ సందర్భంగా స్థానిక ప్రజలు చర్చించుకోవడం విశేషం ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి హరిచంద్ర రెడ్డి, నాయబ్ రసూల్, చంద్రారెడ్డి, ఖాదర్ మస్తాన్, ఎస్ వెంకటేష్, సిహెచ్ సురేష్, షేక్ సంధాని, కామాక్షమ్మ, ఏయంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్, పాశం శ్రీనివాస్ యేసు నాయుడు, తురక సూరిబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ ఒట్టురూ సుధాకర్ యాదవ్, వేలూరు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి కొండేటి శివారెడ్డి సిహెచ్ సూరిబాబు షేక్ మహమ్మద్ వల్లి, ముత్తంగి రామయ్య, వై శ్రీనివాసులు రెడ్డి కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి "అంబేద్కర్"

**- వర్ధంతి సందర్భంగా బాబాసాహెబ్ కు ఘన నివాళి**

**- పీసీసీ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బాల సుధాకర్**



**నెల్లూరు ,మేజర్ న్యూస్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని పిసిసి సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తలారి బాల సుధాకర్ పేర్కొన్నారు. బాబాసాహెబ్ వర్ధంతి ఈ సందర్భంగా స్థానిక వి ఆర్ సి సెంటర్లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాల సుధాకర్ విలేకరులతో మాట్లాడారు. పేద కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ ఉన్నతమైన లక్ష్యాలతో జీవించారని గుర్తు చేశారు. అంటరానితనాన్ని రూపుమాపేందుకు అంబేద్కర్ కృషి ఎనలేనిదని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి దళితుల జీవితాల్లో మార్పునకు శ్రీకారం చుట్టిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అలాంటి మహానేతను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. భావితరాలకు బంగారు బాట వేసిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాల సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట సూర్య మేజర్ న్యూస్** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఘన నివాళులర్పించారు.సూళ్లూరుపేట బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఎలివేటి సంజీవయ్య పూలమాలలు వేసి నివాళులర్పించి, అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఆయన వెంట సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

## మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన వైసీపీ నేతలు

**నాయుడుపేట మండల కన్వీనర్ తంబి రెడ్డి సుబ్రమణ్యం రెడ్డి**

**నాయుడుపేట. మున్సిపల్ చైర్మన్ కటకం దీపిక. వైసీపీ నేతలు**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా నాయుడుపేట పట్టణంలో పలువురు వైసిపి నాయకులు అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధికి తన చివరి శ్వాస విడిచే వరకు కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అడుగుజాడల్లో నడవడమే మనం ఆయనకిచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. వైసిపి నాయుడుపేట మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ మన దేశానికి రాజ్యాంగాన్ని ప్రసాదించిన మహనీయులు అంబేద్కర్ అని, ఆయన కోరుకున్న విధంగా అన్నగారిన వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటికం దీపిక, మున్సిపల్ కౌన్సిలర్లు ధారా రవి,చదలవాడ కుమార్,వైసీపీ నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి,మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,అన్నమేడు చంద్రారెడ్డి,పేట చంద్రారెడ్డి, ఈదా రత్నశ్రీ,గంధవల్లి సిద్దయ్య,చెందేటి వెంకటేశ్వర్లు, పేర్నాటి రాహుల్,భాను ప్రసాద్, సాదు మోహన్, మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.